# సప్తవర్ష సంగ్రామం.. పారిస్ సంధితో పరిష్కారం

గ్రూప్స్ ప్రత్యేకం
చరిత్ర



### బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన

- బెంగాల్ నవాబుగా పరిపాలించిన అలీ వర్ధిఖాన్ 1756లో మరణించారు. కొడుకులు లేనందువల్ల మూడో కుమార్తె కొడుకైన మీర్జా మహ్మద్‌ను అలీవర్ధిఖాన్ మరణానికి ముందే తన వారసుడిగా ప్రకటించాడు. ఇతడే చరిత్ర పుటల్లో సిరాజ్-ఉద్-దౌలా అనే పేరుతో ప్రసిద్ధి కెక్కాడు.
- బెంగాల్ నవాబ్ పదవి చేపట్టేనాటికి సిరాజ్ 23 సంవత్సరాల యువకుడు. స్వేచ్ఛా పిపాసి. ఆంగ్లేయుల కార్యకలాపాలను అదుపు చేయాలనే కోరికతో అనేక చర్యలు తీసుకున్నాడు.
- సిరాజ్‌కు బద్ధశత్రువులైన అమీన్‌చంద్ అనే వర్తకునికి ఆంగ్లేయులు బెంగాల్‌లో ఆశ్రయం ఇచ్చారు. ఇదేవిధంగా సిరాజ్‌ను దెబ్బతీయడానికి ఢాకా రాణి అయిన గస్తీ బేగం సలహాదారుని కుమారుడు అయిన కృష్ణదాస్‌కు కలకత్తాలో ఆశ్రయం ఇచ్చారు.
- ఆంగ్లేయుల ఈ చర్యలు సిరాజ్-ఉద్-దౌలాకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. బెంగాల్‌లో ఆంగ్లేయుల స్థావరాలైన కాశింబజార్, కలకత్తా ఆక్రమించాడు. పుల్టా ప్రాంతంలో ఉన్న ఆంగ్లేయులు మినహా అన్నిచోట్ల సిరాజ్ సైన్యాలు విజయం సాధించాయి.
- కలకత్తా ముట్టడిలో బంధీలుగా చిక్కిన 146 మంది బ్రిటిష్ వారిని (ఒక మహిళతో సహా) సిరాజ్-ఉద్-దౌలా విలియం కోటలోని ఒక చిన్న ఇరుకు గది (18X14X10 అడుగుల)లో బంధించాడని, ఊపిరాడక 123 మంది ఆంగ్లేయ బంధీలు మరణించారని, హల్‌వెల్ (ఈ ఘటనలో ప్రాణాలతో బయట పడిన వారిలో ఒకడు) అనే చరిత్రకారుడు రాశాడు. ఇది 1756, జూన్ 20న జరిగింది. దీన్ని చరిత్రలో చీకటి గది ఉదంతంగా (బ్లాక్ హౌస్ ట్రాజడీ) లేదా కలకత్తా చీకటి గది ఉదంతంగా చెప్తారు.
- ఈ పరిస్థితుల్లో బెంగాల్ వ్యవహారాలను నిర్వహించడానికి పంపిన బ్రిటిష్ సేనానులు రాబర్ట్ క్లైవ్, అడ్మిరల్ వాట్సన్‌లు కాశింబజార్, కలకత్తాను పునరాక్రమించుకుని సిరాజ్‌తో 1757 జనవరిలో అలీనగర్ సంధి చేసుకున్నారు. కానీ సిరాజ్‌ను అంతం చేయాలనే ఉద్దేశంతో సిరాజ్‌కు వ్యతిరేకంగా కూటమిని కూడా ఏర్పాటు చేసుకున్నారు.

### సిరాజ్ వ్యతిరేక కూటమిలోని సభ్యులు

- కలకత్తాలోని సిరాజ్ ప్రతినిధి -మాణిక్‌చంద్
- వర్తక ప్రముఖులు- అమీన్ చంద్, జగత్ సేఠీలు
- ప్రముఖ భూస్వాములు- రాయ్‌దుర్లబ్, ఖాదిమ్‌ఖాన్
- సిరాజ్-ఉద్-దౌలా సేనాని - మీర్జాఫర్ (మీర్ భక్షి)
- రాబర్ట్ క్లైవ్‌కు మీర్జాఫర్‌తో రహస్య ఒప్పందం కుదుర్చిన వర్తక ప్రముఖుడు అమీన్ చంద్. ఈ రహస్య ఒప్పందంలో సిరాజ్‌కు వ్యతిరేకంగా ఆంగ్లేయులకు అనుకూలంగా మీర్జాఫర్ పని చేస్తే సిరాజ్ తర్వాత బెంగాల్ నవాబీదారి ఇవ్వటానికి ఒప్పందం జరిగింది.
- బెంగాల్‌లో బ్రిటిష్ అధికార స్థాపనకు దారి తీసిన ప్లాసీ యుద్ధం 1757, జూన్ 23న సిరాజ్, ఆంగ్లేయుల మధ్య జరిగింది. సిరాజ్ ఓడించబడి మరణించాడు. క్లైవ్ విజయం సాధించాడు. ఒప్పందం ప్రకారం మీర్జాఫర్ బెంగాల్ నవాబు అయ్యాడు.
- ప్లాసీ యుద్ధానంతరం బెంగాల్ నవాబు అయిన మీర్జాఫర్ ఆంగ్లేయులకు 24 పరగణాలు ఇవ్వడం జరిగింది. క్లైవ్‌కు కొంత మొత్తాన్ని చెల్లించారు.క్లైవ్‌ను 1758లో మొదటి బెంగాల్ గవర్నర్‌గా నియమించారు.
- ప్లాసీ యుద్ధంతో బెంగాల్‌లో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన జరిగినట్లు అయింది.
- క్లైవ్ తర్వాత బెంగాల్ గవర్నర్‌గా వాన్ సిట్టార్ట్ (1760-65) నియమితుడయ్యాడు. ఈ బెంగాల్ నవాబు మీర్జాఫర్‌ను తొలగించి మీర్ ఖాసింను బెంగాల్ నవాబుగా నియమించాడు. అందుకు ప్రతిఫలంగా ఆంగ్లేయులకు మీర్ ఖాసిం బర్ద్వాన్, మిద్నాపూర్, చిట్టగాంగ్ ప్రాంతాలను ఇచ్చాడు.
- వాన్ సిట్టార్ మళ్లీ మీర్ ఖాసింను తొలగించి మీర్జాఫర్‌ను బెంగాల్ నవాబుగా నియమించాడు. ఈ పరిస్థితుల్లో మీర్ ఖాసిం అయోధ్య నవాబు షుజా ఉద్దౌలా, మొగల్ చక్రవర్తి రెండో షా ఆలంతో ఒక కూటమిని ఏర్పాటు చేసి ఆంగ్లేయులతో యుద్ధానికి సిద్ధమయ్యాడు.
- బెంగాల్, అయోధ్య, మొఘల్ మిత్ర సైన్యాలు 1764, అక్టోబర్ 24న బ్రిటిష్ సేనల మధ్య సర్ హెక్టర్ మన్రో నాయకత్వంలో బక్సార్ వద్ద గొప్ప యుద్ధం జరిగింది. మిత్ర సైన్యాలు ఓడిపోయాయి. బక్సార్ యుద్ధ విజయంతో బ్రిటిష్ అధికారం సుస్థిరమైంది. మీర్ జాఫర్ బెంగాల్ నవాబుగా కొనసాగాడు.
- 1765 ఫిబ్రవరిలో మీర్ జాఫర్ మరణించగా బ్రిటిష్‌వారు అతని కుమారుడైన నాజిమ్ ఉద్దౌలాతో కొత్త ఒప్పందం కుదుర్చుకొని నవాబు సైన్యాన్ని రద్దు చేసి సైనిక అధికారాలన్ని బ్రిటిష్‌వారికి అప్పజెప్పాడు. బెంగాల్ ప్రభుత్వం పూర్తిగా బ్రిటిష్‌వారి ఆధీనంలోకి వచ్చింది.
- రాబర్ట్ క్లైవ్ 1765లో రెండోసారి బెంగాల్ గవర్నర్‌గా నియమితుడైన తర్వాత 2వ షా ఆలంతోనూ, షుజా ఉద్దౌలాతో 1765లో అలహాబాద్ సంధి చేసుకున్నారు. బెంగాల్, బీహార్, ఒడిశాలలో రెవెన్యూ (దివానీ) అధికారం మొఘల్ చక్రవర్తి నుంచి పొందారు.

**అలహాబాద్ సంధి షరతులు**

- దివానీ అధికారం కంపెనీకి, నిజామత్ అధికారం బెంగాల్ నవాబుకు ఇవ్వబడ్డాయి.
- ఉత్తర సర్కారుపై ఆంగ్లేయ అధికారాన్ని మొఘల్ చక్రవర్తి గుర్తించాడు.
- అలహాబాద్ కారా జిల్లాలను అయోధ్య నవాబు నుంచి తీసుకుని మొఘల్ చక్రవర్తికి ఇచ్చారు.
- బెంగాల్ నవాబుకు 50 లక్షల రూపాయల పెన్షన్ ఇచ్చారు.
- బెంగాల్‌లో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పడింది. అంటే దివానీ పన్నులు వసూలు చేసుకొనే అధికారం.
- ఆంగ్లేయులకు, నిజామత్ పరిపాలనా బాధ్యతలు బెంగాల్ నవాబుకు ఇవ్వబడ్డాయి.
- తర్వాత ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని 1773 రెగ్యులేటింగ్ చట్టం ద్వారా బెంగాల్ గవర్నర్ జనరల్‌గా వచ్చిన వారన్‌హేస్టింగ్ రద్దు చేశాడు.

**బెంగాల్ గవర్నర్‌లు**

| | |
|---|---|
| 1. రాబర్ట్ క్లైవ్ | 1758-60 |
| 2. వాన్ సిట్టార్ట్ | 1760-65 |
| 3. రాబర్ట్ క్లైవ్ | 1765-67 |
| 4. వెరెల్స్ | 1767-69 |
| 5. కార్టియర్ | 1769-72 |
| 6. వారన్‌హేస్టింగ్స్ | 1772-74 |

**బెంగాల్ నవాబులు**

| | |
|---|---|
| 1. అలీవర్ధిఖాన్ | 1740-56 |
| 2. సిరాజ్ ఉద్దౌలా | 1756-57 |
| 3. మీర్ జాఫర్ | 1757-60 |
| 4. మీర్ ఖాసిం | 1760-63 |
| 5. మీర్ అలీఖాన్ | 1763-65 |
| 6. నజీబ్ ఉద్దౌలా | 1765-66 |

### కర్ణాటక యుద్ధాలు

- భారతదేశ చరిత్రలో ఆంగ్లో-ఫ్రెంచి కంపెనీల మధ్య స్థానిక పాలకులతో కలిసి చేసిన మూడు కర్ణాటక యుద్ధాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. భారతదేశ దూర దక్షిణ ప్రాంతాన్ని కర్ణాటక అని వ్యవహరించేవారు.
- కర్ణాటక ఆర్కాట్ కేంద్రంగా బీజాపూర్, గోల్కొండ పరిసర ప్రాంతం.

### మొదటి కర్ణాటక యుద్ధం క్రీ.శ. 1744-1748

- క్రీ.శ. 1744 నుంచి 1748 వరకు భారతదేశంలో ఇంగ్లిష్, ఫ్రెంచి కంపెనీ సైన్యాల మధ్య జరిగిన మొదటి కర్ణాటక యుద్ధానికి తక్షణ కారణం ఐరోపాలో ఆస్ట్రియా రాజైన చార్లెస్ అనంతరం ఆస్ట్రియా సింహాసనం విషయంలో తలెత్తిన వివాదం అని చెప్పాలి. దీన్నే ఐరోపాలో ఆస్ట్రియా వారసత్వ యుద్ధం అంటారు.
- 1740లో ఐరోపాలో ఆస్ట్రియా, ప్రష్యాల మధ్య ఆస్ట్రియా వారసత్వ యుద్ధం ఆరంభమైంది. ఆగర్భ శత్రురాజ్యాలైన ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లు వరుసగా చెరో పక్షం వహించాయి. యుద్ధం ప్రతిధ్వనులు భారతదేశంలో వినిపించడంతో రెండు కంపెనీల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడింది.
- కర్ణాటక నవాబు అన్వరుద్దీన్ సాయంతో ఆస్ట్రియా వారసత్వ యుద్ధ ఫలితంగా ఫ్రెంచి వారు బ్రిటిష్‌వారి స్థావరమైన మద్రాసును ఆక్రమించుకున్నారు. అప్పటి ఫ్రెంచ్ గవర్నర్ డూప్లే.
- ఈ విషయంపై బ్రిటిష్‌వారు అన్వరుద్దీన్‌కు ఫిర్యాదు చేశారు. ఆగ్రహించిన అన్వరుద్దీన్ తన సేనలతో 1764లో ఫ్రెంచివారితో శాంథోమ్ యుద్ధంలో తలపడి పరాజితుడయ్యాడు. ఇది భారత, ఐరోపా సేనలు తొలిసారి ముఖాముఖి తలపడిన యుద్ధం.
- 1748లో ఆస్ట్రియా వారసత్వ యుద్ధం ముగిసింది. ఎక్స్-లా-షాపెల్ సంధితో ముగిసింది. అందులోని యధాతథస్థితి, పునరుద్ధరణ అనే అంశం ఆధారంగా మద్రాసు తిరిగి బ్రిటిష్ వారికి ఇవ్వబడింది. దీంతో మొదటి కర్ణాటక యుద్ధం ముగిసింది.

### రెండో కర్ణాటక యుద్ధం- 1749-1754

- రెండో కర్ణాటక యుద్ధం మొదటి కర్ణాటక యుద్ధానికి కొనసాగింపు. ఈ యుద్ధానికి ప్రధాన కారణాలు రెండు. ఒకటి భారతదేశంలో ఆర్కాట్, హైదరాబాద్‌లో తలెత్తిన వారసత్వ తగాదాలు. రెండోది ఫ్రెంచి-ఆంగ్లో కంపెనీ అధికారుల మధ్య శత్రుత్వం.
- హైదరాబాద్, ఆర్కాట్ వారసత్వ తగాదాల్లో ఇరు కంపెనీల వారు వ్యతిరేక కూటముల్లో చేరారు. దీంతో తిరిగి యుద్ధం ప్రారంభమైంది.
- హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని పాలిస్తున్న దక్కన్ సుబేదార్ నిజాం ఉల్ ముల్క్ 1748లో మరణించడంతో హైదరాబాద్ సింహాసనం కోసం వారసత్వ యుద్ధం ప్రారంభమైంది. ఈ సింహాసనం కోసం నిజాం ఉల్ ముల్క్ కుమారుడు నాజర్‌జంగ్, మనమడు ముజఫర్ జంగ్ మధ్య యుద్ధం ప్రారంభమైంది.
- అదేవిధంగా కర్ణాటక నవాబు దోస్త్ అలీ మరణంతో అన్వరుద్దీన్‌కు చాందా సాహెబ్ ఆర్కాట్ సింహాసనం కోసం వారసత్వ యుద్ధం ప్రారంభమైంది.
- ఫ్రెంచి గవర్నర్ డూప్లే హైదరాబాద్‌లో ముజఫర్ జంగ్‌ను, కర్ణాటకలో చాందా సాహెబ్‌ను సమర్థించి ఒక మిత్రకూటమిగా ఏర్పడి, డి-అతుల్ నాయకత్వంలో క్రీ.శ. 1749లో ఆర్కాట్ సమీపంలో ఉన్న అంబూర్ వద్ద జరిగిన యుద్ధంలో ఆర్కాట్ నవాబు అన్వరుద్దీన్‌ను ఫ్రెంచి సేనలు ఓడించి వధించాయి. అన్వరుద్దీన్ కుమారుడు మహమ్మద్‌అలీ ఆర్కాట్ నుంచి తిరుచునాపల్లికి పారిపోయాడు.
- ఈ విజయంతో డూప్లే ముజఫర్ జంగ్‌ను దక్కన్ సుబేదారుగా, చాందాసాహెబ్‌ను కర్ణాటక నవాబుగా ప్రకటించారు.
- నాజర్ జంగ్ 'లా-టీషే' అనే ఫ్రెంచి సేనాని నేతృత్వంలో జరిగిన ఆకస్మిక దాడిలో చనిపోయాడు.
- ఇదే తరుణంలో ముజఫర్ జంగ్‌ను కడప, కర్నూలు నవాబులు రాయచోటి దగ్గర చంపేశారు. ఫ్రెంచివాడైన బుస్సీ ముజఫర్ సోదరుడైన సలాభత్ జంగ్‌ను హైదరాబాద్ సుబేదారుగా ప్రకటించాడు.
- 1752లో ఆంగ్లేయులు చాందా సాహెబ్‌ను వధించి, మహమ్మద్ అలీని కర్ణాటక నవాబుగా ప్రకటించారు. దీని కోసం రాబర్ట్ క్లైవ్ చేసిన యుద్ధమే ఆర్కాట్ యుద్ధం. 1751-52లో క్లైవ్ విజయం సాధించి ఆర్కాట్ వీరుడిగా శ్లాఘించబడ్డాడు.

### యుద్ధ ఫలితాలు...

- హైదరాబాద్ నవాబు సలాబత్ జంగ్ ఫ్రెంచి వారికి ఉత్తర సర్కారులైన గంజాం, విశాఖపట్నం, గోదావరి, కృష్ణ జిల్లాలు ఇచ్చాడు. వీటిని నిలుపుకోవడం కోసం 1757లో బుస్సీ బొబ్బిలి యుద్ధం కూడా చేశాడు.
- ఆర్కాట్ నవాబుగా మహమ్మద్ అలీ ఆంగ్లేయుల సహకారంతో నియామకం.
- ఫ్రెంచి గవర్నర్ డూప్లే పదవీ విరమణ.

### మూడో కర్ణాటక యుద్ధం - 1756-1763

- మూడో కర్ణాటక యుద్ధానికి కారణం ఐరోపాలో జరిగిన సప్తవర్ష సంగ్రామం. (ఏడు సంవత్సరాల యుద్ధం)
- డూప్లే తర్వాత ఫ్రెంచి గవర్నర్‌గా నియమితుడైన కౌంట్ డి లాలీ బ్రిటిష్ సేనాని సర్ ఐర్ కూట్ చేతిలో చరిత్రాత్మకమైన వందవాసీ యుద్ధంలో 1760లో ఓడిపోయాడు. ఈ యుద్ధం వల్ల లాలీ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ నుంచి బుస్సీ వచ్చేయడంతో ఉత్తర సర్కారులను కూడా పోగొట్టుకున్నాడు.

### ఫ్రెంచివారి పరాజయానికి కారణాలు

- ఫ్రెంచివారు రాజ్యస్థాపన మీద దృష్టి నిలిపి వర్తకాన్ని నిర్లక్ష్యం చేయడం
- ఫ్రెంచి సంస్థ ప్రభుత్వ సంస్థ కావడం, నిబంధనలు ఎక్కువగా ఉండటం
- కౌంట్ డి లాలీ రాజకీయ అవిజ్ఞత
- బ్రిటిష్ నౌకాబలంతో ఫ్రెంచి నౌకాబలం పోటీ పడలేకపోయింది. క్లైవ్ ఫోర్డ్, కూట్ లాంటి సమర్థవంతమైన సేనలు ఫ్రెంచి వారికి లేరు.

- ఇదే సమయంలో విజయనగర చక్రవర్తి ఆనంద గజపతి సహకారంతో కల్నల్ ఫోర్డ్ అయిన బ్రిటిష్ సేనాని సలాబత్ జంగ్‌ను ఆధీనంలోకి తీసుకొని ఉత్తర సర్కార్‌లను పొందాడు.
- ఐరోపాలో జరిగిన సప్తవర్ష సంగ్రామం పారిస్ సంధితో ముగిసింది. అందువల్ల అంతకు ముందు ఆంగ్లేయులు ఆక్రమించి పొందిచ్చేరిని మళ్లీ ఫ్రెంచివారికి ఇచ్చారు. కాని అప్పటికే ఫ్రెంచివారి ప్రాబల్యం పడిపోయింది.

జీబీకే పబ్లికేషన్స్
హైదరాబాద్, 9959361278

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

## పర్సనల్ అసిస్టెంట్‌లు..

**ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో కింది ఖాళీల భర్తీకి యూపీఎస్సీ ప్రకటన విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 323
- పోస్టులు: పర్సనల్ అసిస్టెంట్‌లు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరి తేదీ: మార్చి 27
- వెబ్‌సైట్: https://upsc.gov.in

## ఎన్‌బీసీసీలో..

**నేషనల్ బిల్డింగ్స్, కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 103
- పోస్టులు: జనరల్ మేనేజర్, అడిషనల్ జనరల్ మేనేజర్, మేనేజర్, జూనియర్ ఇంజినీర్
- విభాగాలు: ఇన్వెస్టర్ రిలేషన్, స్ట్రక్చరల్ డిజైన్, సివిల్, లా తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 27
- వెబ్‌సైట్: https://nbccindia.in

## గోవా షిప్‌యార్డ్‌లో..

**గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 106
- పోస్టులు: అసిస్టెంట్ సూపరింటెండెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఆఫీస్ అసిస్టెంట్, పెయింటర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరి తేదీ: మార్చి 27
- వెబ్‌సైట్: https://goashipyard.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఎకానమీ, కరెంట్ అఫైర్స్ (గ్రూప్స్) కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 1969 తెలంగాణ ఆందోళనను ఎవరు ప్రారంభించారు?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర



### గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. కింది ఉప వివరణలను చదవండి?
ఎ) మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను 1999లో అధికారికంగా ప్రకటించారు
బి) సమ్మక్క సారలమ్మ జాతరలో బెల్లం సంప్రదాయకంగా సమర్పించే నైవేద్యంగా వాడతారు
కింది ఐచ్ఛికాల నుంచి సరైన జవాబును ఎంపిక చేయండి?
1) ఎ, బి రెండూ సరైనవే
2) ఎ, బి రెండూ సరికాదు
3) ఎ 4) బి
2. కింది వాటిలో దేన్ని శ్రీ పర్వతం అని పిలుస్తారు?
1) అమరావతి నుంచి నాగార్జున కొండ వరకు ఉన్న పర్వతం
2) నాగార్జున కొండ నుంచి శ్రీశైలం వరకు ఉన్న పర్వతం
3) నాగార్జున కొండ మాత్రమే
4) శ్రీశైలం కొండ మాత్రమే
3. కింది వాటిని జతపరచండి?

| తెలంగాణ మాండలికం | వాటి అర్థాలు |
|---|---|
| ఎ) అంగి | 1) అవసరం |
| బి) అక్కెర | 2) చొక్కా |
| సి) అమాలి | 3) సంతకం |
| డి) దస్తకత్ | 4) కూలి |

1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-3, బి-1, సి-4, డి-2

4. కింది వాటిని జతపరచండి?

| | | |
|---|---|---|
| ఎ) రి సైండర్ హైదరాబాద్ | 1) టి. ఉదయవర్లు | 1) ఎ-1, బి-3, సి-4, డి-2 |
| బి) నమస్తే హైదరాబాద్ | 2) డా. ఎం.ఎ. నయిమ్ | 2) ఎ-2, బి-4, సి-3, డి-1 |
| సి) సలాం హైదరాబాద్ | 3) దాశరథి రంగాచార్య | 3) ఎ-2, బి-1, సి-4, డి-3 |
| డి) మోదుగు పూలు | 4) పరవస్తు లోకేశ్వర్ | 4) ఎ-3, బి-1, సి-2, డి-4 |

5. తొలి తెలంగాణ ఉద్యమ కాలంలో (1969) కింది వాటిలో సినీ హీరో కత్తి కాంతారావు నిర్మించిన సినిమా ఏది?
1) పాతకాపు 2) ఆదర్శం
3) సప్త స్వరాలు 4) రైతు బిడ్డ
6. 'బస్తీ' అనే పదం గురించి కింది వాటిలో ఏది సరైనది?
ఎ) జైన వసతి పదం బసతిగా మారీ బస్తీ అయింది
బి) బస్తీ అనేది ఉర్దూ పదం
సి) ఈ పదం బౌద్ధంతో సంబంధం కలది
డి) బస్తీ అనేది ఒక తెలుగు పదం
కింది ఐచ్ఛికాల నుంచి సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి?
1) ఎ 2) ఎ, బి 3) సి 4) డి
7. బోధన్ రాజులు వేయించిన శాసనాలకు గల పేరు?
1) బోధన్ 2) చోధన్
3) బాదన్ కుర్తి 4) బహుధాన్యపురం
8. గోల్కొండ కోటపై ఎన్ని బురుజులు కలవు?
1) 78 2) 82 3) 87 4) 69
9. హైదరాబాద్‌లోని ఏ కట్టడాన్ని మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబు పూర్తి చేశాడు?
1) గోల్కొండ 2) చార్మినార్
3) మక్కామసీదు 4) ట్యాంక్ బండ్
10. కాకతీయుల కాలంలో విదేశీ వాణిజ్యానికి ఉపయోగపడిన ప్రసిద్ధ రేవు పట్టణం ?
1) పేరూరు 2) మోటుపల్లి
2) వాడపల్లి 4) మంథెన
11. గడి (కోట) అనే పదం ఏ భాషకు చెందినది?
1) తెలుగు 2) తమిళం
3) మరాఠీ 4) బెంగాలీ
12. ఫ్లోరా ఆఫ్ తెంగాణ అనే గ్రంథ రచయిత ఎవరు?
1) ఆచార్య రామయ్య
2) ఆచార్య రామనాథం
3) ఆచార్య పురుషోత్తం రెడ్డి
4) ఆచార్య టి. పుల్లయ్య
13. జైనవాదం తెలంగాణలో అత్యున్నత వైభవాన్ని అనుభవించినది ఎవరి కాలంలో?
1) శాతవాహనులు
2) వేముల వాడ చాళుక్యులు
3) కాకతీయులు
4) విష్ణుకుండినులు
14. హైదరాబాద్‌లో 1857 తిరుగుబాటుకు ఎవరు నేతృత్వం వహించారు?
1) మౌల్వి హుసైని
2) తుర్రేబాజ్ ఖాన్
3) ఖాసీం రజ్వీ
4) బడే గులాం ఖాన్
15. శాతవాహనులు తమ సామ్రాజ్యాన్ని రాష్ట్రాలు/ ప్రాంతాలుగా ఏ రూపంలో విభజించారు?
1) ఆహారాలు 2) పహణీలు
3) క్షేత్రాలు 4) పాఠాలు
16. సాలేశ్వరం శిలా శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
1) తెనాలి-గుంటూరు
2) అమ్రాబాద్ మండలం-నాగర్ కర్నూల్
3) కీసర గుట్ట -మేడ్చల్ జిల్లా
4) కొండాపూర్ -సంగారెడ్డి
17. అన్ని పార్టీల సమావేశం తర్వాత తెలంగాణ మిగుళ్లను లెక్కించడానికి ఏ కమిటీని ఏర్పాటు చేశారు?
1) వాంఛూ కమిటీ
2) ఫజల్ కమిటీ
3) కుమార్ లలిత్ కమిటీ
4) జగన్ మోహన్ రెడ్డి కమిటీ
18. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతిపాదనలకు ప్రతిస్పందనగా తెలంగాణ పోరాట దినాన్ని ప్రకటించడంతోపాటు ఎన్‌జీవోలు వారి సమ్మెను ఏ తేదీన ప్రారంభించారు?
1) ఏప్రిల్ 12, 1969
2) ఏప్రిల్ 15, 1969
3) ఏప్రిల్ 16, 1969
4) ఏప్రిల్ 19, 1969
19. శాతవాహనుల కాలంలో 'కోలికులు' అంటే ఎవరు?
1) స్వర్ణ కారులు 2) బట్టలు నేసేవారు
3) వండ్రంగి పనివారు
4) చరిత్రకారులు
20. రాచకొండ, దేవరకొండ వెలమ ప్రభువులు అని చరిత్రకారులు ఎవరిని పిలుస్తారు?
1) వేములవాడ చాళుక్యులు
2) రేచర్ల పద్మనాయకులు
3) ముదిగొండ చాళుక్యులు
4) విష్ణుకుండినులు

21. కింది రచనలను వాటి రచయితలతో జతపరచండి?

| | |
|---|---|
| ఎ) దాశరథి రాజనందన చరిత్ర | 1) ఈదూరు ఎల్లన్న |
| బి) యయాతి చరిత్ర | 2) మల్లారెడ్డి |
| సి) వైజయంతి విలాసం | 3) సింగచార్యులు |
| డి) శివధర్మోత్తరం | 4) సారంగు తమ్మయ్య |
| | 5) పొన్నెగంటి తెలగనార్యుడు |

1) ఎ-3, బి-5, సి-4, డి-2
2) ఎ-5, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-1, డి-5

22. నిజాం కాలంలో ఎవరి ఆధ్వర్యంలో ఉమ్మడిగా దక్కన్ విమానయాన సంస్థ (దక్కన్ ఎయిర్ లైన్స్ లిమిటెడ్) ఏర్పడింది?
1) నిజాం ప్రభుత్వం- దకోటా ఎయిర్ లైన్స్
2) నిజాం ప్రభుత్వం - విక్టోరియా ఎయిర్‌లైన్స్
3) నిజాం ప్రభుత్వం - లుఫాన్స్ ఎయిర్‌లైన్స్
4) నిజాం ప్రభుత్వం -టాటా ఎయిర్‌లైన్స్
23. కింది ఆంధ్ర మహిళాసభ సమావేశం దాని అధ్యక్షురాలి పేర్లలో సరైంది కానిది ఏది?
1) మొదటి ఆంధ్ర మహిళా సభ సమావేశం - నడిపల్లి సుందరమ్మ
2) మూడో ఆంధ్ర మహిళా సభ సమావేశం - ఎల్లారెడ్డి ప్రగడ సీతాకుమారి
3) ఆరో ఆంధ్ర మహిళా సభ సమావేశం - సందగిరి ఇంద్రదేవి
4) తొమ్మిదో ఆంధ్ర మహిళా సభ సమావేశం - మాడపాటి మాణిక్యమ్మ
24. కింది అంశాలను గమనించండి?
ఎ) అష్ట సూత్ర పథకం 1969లో ప్రకటించారు
2) పంచసూత్ర పథకం 1971లో ప్రకటించారు
3) పెసిడెన్షియల్ ఆర్డర్ (రాష్ట్రపతి ఉత్తర్వులు) 1975లో జారీ చేశారు
4) 1986లో 610 జీవో జారీ అయింది
సరైన వాఖ్య(లు) ఐచ్ఛికాన్ని ఎంపిక చేయండి?
1) ఎ, సి 2) బి, డి
3) ఎ, బి, సి 4) బి, సి, డి
25. కింది వాటిలో ఏది టీజేఏసీ (తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ) నిర్వహించిన కార్యక్రమం కాదు?
1) సమరదీక్ష
2) ఢిల్లీ సంసద్ యాత్ర
3) పోరు గర్జన
4) సకల జన భేరి
26. శ్రీకృష్ణ కమిటీ మెంబర్ సెక్రెటరీగా వ్యవహరించింది ఎవరు?
1) రణబీర్ సింగ్ 2) వి.కె. దుగ్గల్
3) రవీందర్ కౌర్
4) సజ్జన్ కుమార్

27. కింది బహిరంగ సభలను అవి జరిగిన ప్రదేశాలతో జతపరచండి?

| | | |
|---|---|---|
| ఎ) సింగూరు సింహగర్జన | 1) సిరిసిల్ల | 1) ఎ-1, బి-4, సి-3, డి-5 |
| బి) ఓరుగల్లు వీర గర్జన | 2) వరంగల్ | 2) ఎ-3, బి-2, సి-4, డి-1 |
| సి) కదనభేరి బహిరంగ సభ | 3) నిజామాబాద్ | 3) ఎ-4, బి-2, సి-1, డి-3 |
| డి) ఇందూరు సింహగర్జన | 4) సంగారెడ్డి | 4) ఎ-4, బి-2, సి-5, డి-3 |
| | 5) జనగామ | |

28. మొఘల్, రాజస్థానీ, జపానీ తోటలు కింది ఏ ప్రదేశంలో భాగంగా కనిపిస్తాయి?
1) గోల్కొండ కోట
2) ఫలక్‌నుమా ప్యాలెస్
3) చౌమహల్లా ప్యాలెస్
4) సైఫూ సమాధులు
29. బతుకమ్మ పండగ ప్రారంభం చివరి రోజుల పేరు ఏమి?
1) వేపకాయల బతుకమ్మ , అట్ల బతుకమ్మ
2) నానుబియ్యం బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ
3) అటుకుల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ
4) ఎంగిలిపూల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ
30. శ్రీకృష్ణ కమిటీ సిఫారసులకు సంబంధించి సరిగా జతపరచనిది ఏది?
1) ఐదో సిఫారసు : రాష్ట్రాన్ని రెండుగా విభజించడం, హైదరాబాద్‌ను తెలంగాణ రాజధానిగా చేయడం, ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిని నిర్మించడం
2) రెండో సిఫారసు: రాష్ట్రాన్ని రెండుగా విభజించడం, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయడం
3) నాలుగో సిఫారసు: రాష్ట్రాన్ని ఐక్యంగా ఉంచడానికి యథాతథా స్థితిని కొనసాగించడం
4) మూడో సిఫారసు : రాయల తెలంగాణ, సీమాంధ్రులను ఏర్పాటు చేయడం
31. మా తెలంగాణ అనే వార్తపత్రికను తీసుకువచ్చింది ఎవరు?
1) తెలంగాణ ప్రజా సమితి
2) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్
3) తెలంగాణ జనసభ
4) తెలంగాణ ఫౌండేషన్
32. 1969 తెలంగాణ ఆందోళనను ఎవరు ప్రారంభించారు?
1) నల్లగొండ ఉపాధ్యాయులు
2) కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగులు (కేటీపీఎస్)
3) ఉస్మానియా మెడికల్ కాలేజీ విద్యార్థులు
4) రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగులు
33. తెలంగాణలోని ఏ కుల సమూహాలు గ్రామ దేవతల కథకులుగా సుపరిచితులు?
ఎ) అసాదిగ బి) చిందోలు
సి) ఎరుకుల డి) పంబాల
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, డి
34. తెలంగాణలో 'బిండినీ వెట్టి వ్యవస్థకు సంబంధించి కింది వారిని పరిగణించండి?
ఎ) అది వేతన కార్మిక వ్యవస్థగా ఉండేది
బి) ఇది కట్టు బానిస వ్యవస్థగా ఉండేది
సి) ఈ వ్యవస్థలో నిమ్న కులాల వారిచేత భూస్వాములు వారి గృహాల్లో పనులు చేయించుకునేవారు
డి) ఈ వ్యవస్థలో కులాలవారీగా భూస్వాముల ద్వారా పూర్తి రక్షణ లభించేది
1) బి, సి
2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి
35. ఏ టెలివిజన్ చానల్ తెలంగాణ, ఆంధ్ర ఇరు ప్రాంతాల్లో 'దశా దిశా' అనే పేరుతో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించింది?
1) జీ-న్యూస్ 2) టీవీ-9
3) హెచ్ఎంటీవీ 4) టీ-న్యూస్
36. 1969 ఆందోళనలో 37 రోజుల సమ్మెను నిర్వహించిన తెలంగాణ ఎన్‌జీవో నాయకుడి పేరేమిటి?
1) బాకర్ అలీ మిర్జా
2) ఎం. నారాయణ రెడ్డి
3) కె.ఆర్. అమోస్
4) బి.వి.రాజు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4 | 2-2 | 3-1 | 4-3 |
| 5-3 | 6-1 | 7-4 | 8-3 |
| 9-3 | 10-2 | 11-3 | 12-4 |
| 13-2 | 14-3 | 15-4 | 16-2 |
| 17-3 | 18-2 | 19-2 | 20-2 |
| 21-1 | 22-4 | 23-4 | 24-3 |
| 25-3 | 26- 2 | 27-3 | 28-2 |
| 29-4 | 30-3 | 31-2 | 32-2 |
| 33-1 | 34-1 | 35-3 | 36-3 |